Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018


# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 90 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 28 సెప్టెంబర్ 2025



## ప్రాజెక్టులన్నిటికీ భారీ వరద




# బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారింది



విజయవాడ: బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. "అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది.

సేఫ్టీ, సెక్యూరిటీ కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలి" అని చంద్రబాబు తెలిపారు



# హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి: అభిమానులకు పవన్ సూచన

హైదరాబాద్: హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక

చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు

# మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షసాధింపు

**లిక్కర్ కేసులో కావలనే మిథున్ రెడ్డిపై కేసు**

**ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం**

**జైలులో మిథున్ రెడ్డిని పరామర్శించిన అమర్నాథ్**




రాజమండ్రి: కక్ష పూరితంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖత్‌లో మాజీ మంత్రి అమర్నాథ్, విజయనగరం జడ్పీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కలిశారు.. ఆ తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇదే విధంగా ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి కక్ష పూరితంగా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. కక్ష పూరితంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడానికి జరిగిన కుట్ర అని ఆరోపించారు. నేరస్తులను బయట విడిచిపెట్టి వారి చెప్పిన పేర్లతో సంబంధం లేని వ్యక్తులను జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. అక్కడ అడ్డా అన్నారు.




## 31మంది మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

# తొక్కిసలాట

**టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట**

**మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు**

**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..**

**సహాయక చర్యలకు ఆదేశం**

**ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**

ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు-చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది.




## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

**వచ్చే ఎన్నికల్లోరేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే**

**బిఆర్ఎస్‌లో చేరిన పలువురితో కెటిఆర్**




## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది.

## కళ్లు మూసి తెరిచేలోగా..




మూసీకి వరదొచ్చింది. ఆ వరద కట్టలు తెంచుకుంది. గంధంగూడ నుంచి నాగోలు దాకా గట్టున, ఆ సమీపంలో ఉన్న వేల సంఖ్యలో ఇళ్లను వరద ముంచెత్తింది...

కళ్లు మూసి తెరిచేలోగా..

గంధంగూడ నుంచి నాగోలుదాకా పరిస్థితి ఆగమాగం.. వరదతో పరీవాహక ప్రాంతాల్లో తీవ్ర అల్లకల్లోలం

## బిసి రిజర్వేషన్లపై జివో హైకోర్టులో విచారణ






## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ- చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు-కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు-న్నారని మాజీ మంత్రి కేటీ-ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎ÷-లాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు- తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

## బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

హైదరాబాద్: బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటు-వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ- వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు- పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం



హైదరాబాద్: తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ-పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ - టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట



చెన్నై:తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు









**తిరుమల:** శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు-, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు.

ఉత్తేజిత దినపత్రిక



# భారత స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ నాగప్ప అమరావతమ్మల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి సెప్టెంబర్ 27**



శనివారం స్వాతంత్ర పోరాటంలో బహుజనుల పాత్ర మరువలేనిది......బహుజన విద్యావంతుల వేదిక.. భారత స్వాతంత్ర ఉద్యమం లో కర్నూలు జిల్లా పాత్ర కీలకమైనది.కర్నూలు కు చెందిన బహుజన నాయకుడు సర్దార్ నాగప్ప అయన సతీమణి అమరావతమ్మల స్వాతంత్ర పోరాటంలో నిర్వహించిన పాత్ర స్వాతంత్ర ఉద్యమచరిత్రలో కర్నూలు జిల్లాను అగ్రభాగాన నిలిపింది. గాంధీజీ కర్నూలు పర్యటన అనంతరం అయన పిలుపుతో ప్రేరణ పొందిన నాగప్ప చదువుకు స్వస్తి చెప్పి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. వివాహంఅనంతరం అయన భార్య శ్రీమతి అమరావతమ్మ కూడా సత్యాగ్రహం లో పాల్గొనడమే కాక నిండు చూలా లిగా ఉండగానే జైలు జీవితం గడిపింది. జైలు లోనే బిడ్డను ప్రసవించింది. ఇలాంటి గొప్ప త్యాగ ధనులు పోరాట పటిమ కలిగినఅరుదైన దేశభక్తులు మన జిల్లాలో ఉండటం మందరికి గర్వకారణం.స్వాతంత్ర అనంతరం పార్లమెంట్ సభ్యుడుగా ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో శాసన సభ్యుడుగా రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా దేశానికీ సేవలందించిన ఇంతటి గొప్ప యోధులను తలచుకోవటం మనందరి బాధ్యత అందుకే సర్దార్ నాగప్ప గారి 115వ జయంతి ఉత్సవాలను వారి కుటుంబ సభ్యుల సహకారం తో బహుజన విద్యావంతుల వేదిక నిర్వహించుచున్నది. ప్రముఖ చరిత్ర రచయిత డి. అజీజ్ రచించిన "సర్దార్ నాగప్ప" ఒక స్వాతంత్ర సమరయోధుని జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కూడా అయన జయంతి నాడు 06/10/2025నాడు ఆవిష్కరణ జరుగును. కనుక స్వాతంత్ర పి పాస కలిగిన ప్రజలు అయన అభిమానులు పాల్గొనాలని వారికీ ఘన నివాళి అర్పించాలని బహుజన విద్యావంతుల వేదిక పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమం లో ఆహ్వాన కమిటీ అధ్యక్షులు నక్కలమిట్ట శ్రీనివాసులు బహుజన విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు జె. వి కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామశేషయ్య, ప్రధాన కార్యదర్శి పెరికల రంగస్వామి.వర్మ, శివశంకర్ కరుణాకర్ కుటుంబ సభ్యులు సర్దార్ నాగప్ప కుమార్తె శ్రీమతి సర్దార్ విజయలక్ష్మి దామోదరం రాధాకృష్ణమూర్తి పోతుల శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు ఆహ్వాన కరపత్రాన్ని విడుదల చేశారు....

దాసరి రామశేషయ్య. రాష్ట్రాధ్యక్షులు... %Ap% బహుజన విద్యావంతుల వేదిక..

# కోరికలు తీర్చే స్వామి శ్రీ కోన వెంకటేశ్వరుడు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 27**



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతిగా పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని భక్తులు తెలిపారు.నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 27**



శనివారం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక 5. వ వార్డ్ %NTR% కాలనీ శివన్న నగర్ ప్రాంతంలో ఇంటి ఇంటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బంది వెల్ఫేర్.నాగరాజు రవి ఎమ్మిగనూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహేష్ అన్న కమిటీ సభ్యులు అబ్దుల్లా బుగేడే. నాగరాజు 5.వ. వార్డ్ కౌన్సిలర్ ఆమానుల్లా తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు. యంగల.ఈరన్న.nbk. ప్రధాన కార్యదర్శి k. నాగుర్ భాష యూనిట్ ఇన్చార్జ్ A. శ్రీనివాసులు సాదిక్ ఉస్మాన్ బాషా నాగరాజు శంకర్ నూతన్ మధు ముని పాల్గొన్నారు.

# తిరుపతి ఐఐటీలో రూ.1250 కోట్లతో అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ప్రారంభించిన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు : జిల్లా కలెక్టర్

**తిరుపతి , ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 27:**



ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటీ నందు రూ.1250 కోట్లతో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో గౌ,,భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారనీ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం ఏర్పేడు వద్ద ఉన్న ఐఐటి క్యాంపస్ నందు పలు అభివృద్ధి పనులకు సంబందించి వర్చువల్ విధానంలో ప్రారంభం చేయుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి, ఐఐటి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి మాట్లాడుతూ ఐఐటి తిరుపతి స్థిరమైన సాంకేతికతలతో కూడిన క్యాంపస్‌లలో తిరుపతి ఐ.ఐ.టి ఒకటని పేర్కొన్నారు. సెమీకండక్టర్లు మరియు శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధన కార్యకలాపాలను గూర్చి తెలిపారు. ప్రాంతీయ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించడానికి ఐఐటి తిరుపతి స్థానికంగా సంబంధిత సవాళ్లను కూడా చేపట్టాలని చెప్పారు. ఐఐటిలకు, ముఖ్యంగా ఐఐటి తిరుపతికి, ఫేజ్ బి అభివృద్ధి కోసం నిధులు కేటాయించినందుకు గౌరవ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఒరిస్సా లోని జార్స్ గూడ నుండి దేశవ్యాప్తంగా 8 ఐఐటీలలో సుమారుగా 11 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారని తెలిపారు. అందులో భాగంగా తిరుపతి నందు గల ఏర్పేడు ఐఐటిలో సుమారు 1250 కోట్లతో ఫేస్ - బి పనులకు ప్రారంభం చేసారని తెలిపారు. ఈ పనులను రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయనున్నామని తెలిపారు. ఈ చేపట్టబోయే పనులతో ఐఐటీలో 3 అకడమిక్ బ్లాక్స్, ఒక మెగా ఇండోర్ ఆడిటోరియం, ఒక ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, రెసిడెన్షియల్ ఫెసిలిటీస్, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ రాబోతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఐఐటి క్యాంపస్ లో 1800 మందికి వసతి సదుపాయం ఉందని, ఈ ఫేస్- బి పనులు 2029 కల్లా పూర్తి చేయ గలిగితే మరో 2650 మంది విద్యార్థులకు వసతి కలగనుందని తెలిపారు. ప్రస్తుతం తిరుపతి ఐఐటీ నందు 8 బీటెక్ కోర్సులు, 15 ఎంటెక్ కోర్సులు , వివిధ పీహెచ్డీ కోర్సులు అందిస్తున్నారని, ఈ పనులు పూర్తయ్యేటప్పటికి మరిన్ని కోర్సులు అందుబాటులోకి రానున్నాయనీ తెలిపారు. ఫేస్- బి నందు జరగున్న పనులు 2029 కల్లా పూర్తి అయ్యి తిరుపతి ఐఐటీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని తెలిపారు.

ఇందులో భాగంగా గౌ.భారత ప్రధాన మంత్రి గారు ఒరిస్సా లోని జార్జి గూడ నందు శిలాఫలకంను ప్రారంభించారు. గౌ,, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజయవాడ నుండి ఈ కార్యక్రమానికి వర్చువల్ ద్వారా పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ బి.ఎస్. రెడ్డి, చీఫ్ ఇంజనీర్-కమ్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, %జూవెణ% మరియు ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్, %××% తిరుపతిబీ బ్రిగేడియర్ (డాక్టర్) కృష్ణ కుమార్, రిజిస్ట్రార్‌బీ డీన్‌లుబీ ఫ్యాకల్టీబీ సిబ్బందిబీ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వంతెన ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

౧- కలుగొట్ల రోడ్ లో పొంగిపొర్లుతున్న జీర్ జీర బండ వంకను పరిశీలించిన టిడిపి నేత కదిరికోట ఆదెన్న

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 27 శనివారం.**



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎమ్మిగనూరు పట్టణంలో కలుగొట్ల రోడ్డు నందు గల "జీర్ జీర బండ వంక" పొంగిపొర్లుతుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. దీంతో డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ వాసులు సమస్యను టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న గారి దృష్టికి తేవడంతో ఆయన శనివారం వంక ప్రవాహాన్ని స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సమస్య చాలా ఏళ్లుగా ఉందని, వంక వంతెనను ఎత్తు పెంచి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భారీ వర్షాలకు వంక పొంగిపొర్లుతుండడంతో ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలగడమే కాకుండా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ (న్యూ ఎస్సీ కాలనీ) లో వంక ప్రక్కన ఉండే ఇళ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ వంక ప్రవాహాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ టిడిపి సీనియర్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, మరియు జగతాప్ జై పాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మున్సిపాలిటీ లలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలి.

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 27.**



చిన్న మున్సిపాలిటీల్లో సైతం పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టేలా సహకరిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తమతో కలసి వచ్చే ఐదు చిన్న మున్సిపాలిటీల కమిషనర్లు, నగరపాలక సంస్థ అధికారులతో శనివారం కమిషనర్ సమావేశమై ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీల్లో ఉన్న వసతులు, కల్పించాల్సిన వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో స్వచ్ఛ భారత మిషన్ తో ప్రజల్లో అవగాహన కల్పించిన మేరకు చెత్త నిర్వహణ వంద శాతం నిర్వహణ చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా శనివారం స్వచ్ఛ సాగర్ జోడి కండక్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో రెండు రకాలైన నగరాలు ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన నగరాలు మరి కొన్నింటిని కలుపుకుని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన తిరుపతి నగరంతో కుప్పం, మడకశిర, మైదకూటు, కమలాపురం, జమ్మలమడుగు మున్సిపాలిటీల ను పారిశుద్ధ్య నిర్వహణలో మరింత మెరుగ్గా ఉండేలా సహకరిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచేలా సిద్ధం చేస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తూకివాకం వద్ద నిర్వహిస్తున్న చెత్త నిర్వహణ కేంద్రాన్ని కమిషనర్లు పరిశీలించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ కమిషనర్ డాక్టర్ యువ అన్వేష్, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**ఎమ్మిగనూరు**



ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక 15వ వార్డు రేషన్ షాప్ పరిధిలో ఉన్న కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన టీడీపీ 15వ వార్డు కౌన్సిలర్ కొండాపూర్ ఇసాక్ గారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మార్ట్ డిజిటల్ కార్డులో రేషన్ కార్డుదారు పేరు, కార్డు నెంబర్, చౌక దుకాణం నెంబర్, ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ వరకు కార్డుదారులకు సచివాలయం సిబ్బంది. ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తారని, ఆ తర్వాత రెండో తేదీ నుండి రేషన్ షాపుల్లో రేషన్ డీలర్లు వద్ద నుంచి పంపిణీ ప్రక్రియ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనసేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 27**



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహనసేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు.

**" వైదిక విజ్ఞానం "**

డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణశర్మ భారతీయ సంస్కృతికి, తత్త్వజ్ఞానానికి మూలమే వేదాలు. సమాజంలోని ప్రతి వ్యక్తి మన ప్రాచీన భారతీయుల విజ్ఞాన వైభవాన్ని, విశాల దృక్పథాన్ని అర్థం చేసుకున్నప్పుడే అర్షవ్మాయానికి ఆదరణ లభిస్తుంది. శ్రీమద్భాగవత వైశిష్ట్యం, కల్పసూత్రాలు, బ్రహ్మచర్య ప్రాశస్త్యం, వాయూత్పత్తి ప్రాణం, జీవితలక్ష్యాలు, ధన్యోపాఖ్యాన గాంభీర్యం, ప్రాచీన భారతీయ యంత్రవిజ్ఞానం, వైమానిక శాస్త్ర పరిచయం, మహావీరుడు మహావీరం, హరప్పా అవశేషాలలో శివావతారాలు, ఆరాధన- అనుభూతి, మృత్యువు, దయానంద సరస్వతి - ఆయన వ్యాఖ్యాన పద్ధతి- అనే శీర్షికలు వైదిక విజ్ఞానం అనే ఈ గ్రంథంలో తెలియజేశారు." జానపదుల ఆధ్యాత్మికత "

డాక్టర్ పులికొండ సుబ్బాచారి

జానపద సాహిత్యమంటే పల్లె ప్రాంతాలలో గ్రామీణుల మధ్య ప్రచారమైన సాహిత్యం. మనం నిత్యజీవితంలో పల్లెటూరి జనాన్ని, గ్రామీణుల్ని జానపదులంటాం. కానీ ఒక విశ్వాసం కలిగిన వారందరూ జానపదులే. వీరికి సంబంధించిన సాహిత్యమే జానపద సాహిత్యమవుతుంది. జానపద సంప్రదాయంలో సరికొత్త దీక్షలు సామాన్య ప్రజలను ఆధ్యాత్మికతారంగంలో ప్రవేశింపజేశాయి. ఈ జానపద వ్మాయంలో నాగరీకులు కూడా ఆశ్చర్యపడే కళాతీరులున్నాయి. వీటన్నిటికి సంబంధించిన పరిజ్ఞానాన్నిటీటీడీ సామాన్య ప్రజలకు ఈ గ్రంథం ద్వారా అందించింది."ఆనంద నిలయం"(ఇంగ్లీషు అనువాదం) ఆచార్య భోగరాజు పార్వతి కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారు వేంకటాద్రిని చేరిన విధానం, వరాహక్షేత్రంపై నివాసం ఏర్పరచుకొని ఆనందనిలయ దివ్య విమానాన్ని వైకుంఠం నుండి తెప్పించుకోవడం, పద్మావతీ శ్రీనివాసుల కల్యాణంతోపాటు స్వామి పుష్కరిణీ మాహాత్మ్యం, తిరుమల క్షేత్రంలోని దివ్యతీర్థాలు, తొండమానుని ఇతివృత్తం మొదలైన అనేక విషయాలను అర్థమయ్యేలా చక్కటి ఆంగ్ల భాషలోకి అనువదించారు.

# ఎమ్మిగనూరు పట్టణంలో మైనారిటీ కాలనీ ఏర్పడి 29 సంవత్సరాలైనా అభివృద్ధికి నోచుకుపోవడం ప్రజా ప్రతినిధుల వైఫల్యానికి నిదర్శనం



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 27 శనివారం**

మైనార్టీ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా మాయ మాటలతో మైనార్టీ కాలనీ ప్రజలను మోసం చేస్తున్న ప్రజా ప్రతినిధులుమైనార్టీ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు,వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆ కాలనీ ప్రజలను ఆదుకోవాలని కోరుతూ CPI పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున వర్షంలోనే మైనార్టీ కాలనీ ని పరిశీలన చేసిన సిపిఐ బృందం.




మన కర్నూలు నగరంలో మౌరిఇన్ గొప్ప షాపింగ్ మాల్ ముఖ్య అతిధి గా జుబేదా ఆలీ కలెక్షన్. ప్రారంభించబడినది . తారుకు 27 28 రెండు రోజుల్లో మాత్రమే ఈ అవకాశాన్ని కర్నూలు నగర ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఉపయోగించుకోవాలని కోరడమైనది . ఇట్లు జుబేదా ఆలీ కలెక్షన్ కర్నూల్

## శరన్న నవరాత్రి ఆరవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అలంకరణతో భక్తులకు దర్శనం





**:అమ్మవారిని దర్శించుకున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్రా సురేంద్రనాథ్ రెడ్డి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 27:**

శనివారం అమ్మవారు మహాలక్ష్మి ఆలంకారంలో అమ్మవారు భక్తులందరికీ దర్శనమిచ్చారు. ముఖ్యఅతిథిగా అమ్మవారిని టిడిపి సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారిని గౌరవ మర్యాదతో ఆహ్వానించి ప్రత్యేకమైన తీర్థ ప్రసాదరావు అందించారు. ఆలయ పూజారులు మాట్లాడుతూ ఈరోజు అమ్మవారు మహాలక్ష్మి స్వరూపం
మహాలక్ష్మి అమ్మవారు ధనం, ఐశ్వర్యం, సౌభాగ్యం ప్రసాదించే తల్లిగా భావించబడతారు.నాలుగు చేతులతో పద్మ పుష్పాలు ధరించి భక్తులను కరుణిస్తున్నారు.
రెండు చేతుల నుండి ధన, ధాన్యాల వర్షం జరుగుతూ ఉంటుంది అని భక్తులు భావిస్తారు.అభయ హస్త ముద్రలో భక్తులకు రక్షణను ప్రసాదిస్తూ ఆశీర్వదిస్తారు. అమ్మవారి వాహనం గజం (ఏనుగు) లేదా సింహం రూపంలో ప్రతీకాత్మకంగా ఉంటుంది. పద్మాసనంపై కూర్చుని, పద్మాలపై విరాజిల్లుతూ సర్వ లోకాలకు కాంతి ప్రసరిస్తారు.మహాలక్ష్మి ఆలంకార దర్శనం కలిగిన భక్తులకు ఐశ్వర్యం, సౌభాగ్యం, సంతోషం, శాంతి లభిస్తాయి. ఈ ఆలంకారంలో అమ్మవారి రూపం చూసినవారికి ధనసంపత్తులు పెరిగి, కుటుంబంలో ఆనందం నిండుతుందని నమ్మకం.భక్తులు ఎరుపు, పసుపు లేదా గులాబీ రంగు పుష్పాలతో అమ్మవారిని పూజిస్తే, ధనసౌభాగ్యాలు పెరుగుతాయని శాస్త్రోక్తంగా చెప్పబడింది.ఈ కార్యకమనికి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాంద్ర సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.మరియు శ్రీనివాసులు గ్రామ నాయుకులు నాగరాజు మాజీ ఎంపిటిసి రామకృష్ణ నాయుడు,డి గోవిందు,సవారి, సయ్యద్ బాషా, దామోదర్,శేఖర్ గౌడ్,బాలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి చెన్నై గొడుగులు

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 27**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి తొమ్మిది గొడుగులు శనివారం తిరుమలకు తీసుకొచ్చింది. సమితి ట్రస్టీ శ్రీ ఆర్.ఆర్.గోపాల్‌జి ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. చెన్నైకి చెందిన హిందూ ధర్మార్థ సమితి 21వ సారి శ్రీవారికి గొడుగులు సమర్పించింది. ఆలయం ముందు ఈ గొడుగులను టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్‌కు అందించారు. నాలుగు మాడ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయంలోకి తీసుకెళ్లారు. గరుడసేవలో ఈ గొడుగులను అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అక్రమవలసదారులపై అమెరికా అరాచకం!

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి స్వేదేశాలకు పంపించి వేస్తున్నారు. ఈక్రమంలోనే వారిపై దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా యూఎస్‌లో ఉంటున్న పలువురు అక్రమ బ్రెజీలియన్లను కాళ్లు, చేతులు కట్టేసి తాగేందుకు గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా విమానంలో వారి దేశానికి పంపారు. కనీసం వారిని బాత్రూమ్‌లు కూడా వాడుకోనివ్వకుండా నరకం చూపించారు. అమెరికా తీరుపై బ్రెజిల్ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

గతేడాది నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి వారం రోజుల క్రితమే 47వ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు డొనాల్డ్ ట్రంప్. బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటున్నారు. వారిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అనేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా అమెరికానే అక్రమ వలసదారులను గుర్తించి.. 500 సైనిక విమానాల ద్వారా వారిని స్వదేశాలకు పంపుతోంది.

అయితే తాజాగా యూఎస్ సర్కారు.. బ్రెజిల్ నుంచి అక్రమంగా వచ్చి అమెరికాలో జీవిస్తున్న పలువురిని గుర్తించి తిరిగి వెనక్కి పంపింది. ఈక్రమంలోనే వారికి నరకం



చూపించింది. జైల్లో ఉన్న ఖైదీల పట్ల చూపించే కనికరం కూడా చూపించకుండా తరలించడంపై బ్రెజిల్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో అక్రమంగా వలస పొందుతున్న 80 మంది బ్రెజీలియన్లను ఆదివారం రోజు తిరిగి స్వదేశానికి పంపించింది. అయితే బ్రెజిల్ ఉత్తర నగరమైన మనౌస్‌లో ఆ విమానం ల్యాండ్ కాగా.. 80 మంది బ్రెజీలియన్ పౌరులు చేతులకు సంకెళ్లతో ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వారందరినీ ప్రశ్నించగా అమెరికా వారికి చూపించిన నరకం గురించి చెప్పి కన్నీటి పర్యంతం అయ్యారు. ముఖ్యంగా తాము విమానంలో ఎక్కడానికి ముందే తమ చేతులకు సంకెళ్లు వేసినట్లు తెలిపారు.

ఆపై విమానంలోకి వచ్చి కూర్చున్నాకా తమ కాళ్లు కూడా కట్టేశారని బ్రెజీలియన్లు వివరించారు. విమానంలో ఉండగా.. దాహం వేస్తుందని అడిగితే కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా అందించకుండా తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. బాత్రూం వెళ్లాలని చెప్పినా వారు పట్టించుకోకుండా తమను అలాగే ఉంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్లు లేక బాత్రూంకు వెళ్లలేక అనేక మంది అస్వస్థతకు గురయ్యారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యూఎస్ నుంచి ఇదే విమానంలో వచ్చిన ఎడ్గార్ డా సిల్వా మౌరా అనే 31 ఏళ్ల కంప్యూటర్ టెక్నీషియన్ మాట్లాడాతూ.. బహిష్కరణకు ముందే తాను 7 నెలల పాటు అమెరికా నిర్బంధంలో ఉన్నట్లు తెలిపాడు. విమానంలో పలు సాంకేతిక సమస్యల వల్ల ఏసీలు కూడా పని చేయకపోవడంతో.. అనేక మంది మూర్ఛపోయారని వివరించారు.

అలాగే 21 ఏళ్ల లూయిస్ ఆంటోనియా రోడ్రిగ్స్ శాంటోస్ మాట్లాడుతూ.. ఏసీలు నాలుగు గంటలు పని చేయలేదని దీని వల్ల పలువురు శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. తాము వచ్చిన విమానం ఆగ్నేయ నగరమైన హారిజోంటేలో ల్యాండ్ కావాల్సిందని కానీ సాంకేతిక సమస్యల కారణంగా మనౌస్‌లో ల్యాండ్ చేశారని స్పష్టం చేశారు. అక్రమ వలసదారుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించింది. బ్రెజిలియన్ పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇకపై పంపించే వారినైనా చేతులకు సంకెళ్లు లేకుండా.. గౌరవంగా తీసుకు రావాలని వెల్లడించింది. చూడాలి మరి అమెరికా ముందుందు మరేం చేయనుందో.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు: ఎంపీడీఓ రాణెమ్మ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 27**



జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని సి.బెళగల్ మండల అభివృద్ధి అధికారిని రాణెమ్మ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై జీఎస్టీ మండల స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణ వల్ల నిత్యవసర సరుకులు, గృహపకరణాలు, విద్య, వస్త్రాలు, క్రీడా వస్తువులు, స్టేషనరీ ఉత్పత్తులు రంగాలలో పన్నులు తగ్గుతాయని ఆమె తెలిపారు. వ్యవసాయ ఉపకరణాల కూడా గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. గుడ్ సర్వీస్ టాక్స్ 33 వైద్య, డ్రగ్స్ మరియు మందులపై పూర్తిగా తొలగించడమైనదని, ఇతర వస్తువులపై జిఎస్టి 28 నుండి 18 శాతం వరకు తగ్గించడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రజలకు లాభదాయకంగా ఉంటుందన్నారు. జీఎస్టీ ఫలాల గురించి మహిళా సంఘాలు, గ్రామ సంఘాలు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి జీఎస్టీ పన్నుల తగ్గింపు వల్ల నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, సి.బెళగల్ ప్రాథమిక వైద్యురాలు నిస్సి మెర్సీ, మండల పరిపాలనాధికారి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వయసు పైబడిన వరుణ్ని చూసి.. స్పృహ తప్పిన వధువు..

వయసు పైబడిన వ్యక్తిని ఓ యువతికి ఇచ్చి పెళ్లి చేయబోగా.. తన పక్కన కూర్చున్న వ్యక్తిని చూడగానే ఆ యువతి కేక వేసి పడిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియో నిజంగా జరిగింది కాదు. హ్యూమర్ కోసం తీసిన స్క్రిప్టెడ్ వీడియో.

వివాహం అనేది చాలా పెద్ద ప్రక్రియ. ఫొటోలు చూడటంతో మొదలుపెట్టి.. పెళ్లి చూపులు, ఎంగేజ్‌మెంట్, పెళ్లి, రిసెప్షన్.. ఇలా రోజుల తరబడి ఈ ప్రక్రియ సాగుతుంది. అయితే పాత రోజుల్లో ఈ సుదీర్ఘ ప్రక్రియ ఉండేది కాదు. పెద్దవాళ్లు వెళ్లి పిల్లను లేదా పిల్లాణ్ని చూసుకొని వచ్చి నేరుగా పెళ్లి చేసేవారు. పెళ్లయ్యేంత వరకు తన భర్త ఎలా ఉంటాడో భార్యకు తెలిసేది కాదు. ఇప్పటికీ ముస్లిం సమాజంలో అక్కడక్కడ ఇలాంటి కట్టుబాట్లు కనిపిస్తుంటాయి. ఇలాంటి కట్టుబాట్ల ఆధారంగా తీసిన ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

“బంగ్లాదేశ్‌లో పెద్దలు కుదిర్చిన పెళ్లిలో.. తాను వివాహం చేసుకున్న వ్యక్తిని చూడగానే యువతి స్పృహతప్పి పడిపోయింది.” అనే క్యాప్షన్‌తో ఉన్న ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ పేజీలో 2025 జనవరి 25న పోస్టు చేశారు. చాలా మంది అమ్మాయిల విషయంలో ఇది నిజం అని వీడియోపై రాసుకొచ్చారు.

ఈ వీడియో నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ వీడియో స్క్రీన్ షాట్ సాయంతో గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా వెతికింది. జనవరి 18న హెదయత్ ఇస్లాం వ్లాగర్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేసిన వీడియో కనిపించింది. దానికి వైరల్ వీడియో, ఫన్నీ వీడియో అనే హ్యాష్ ట్యాగ్‌లు జతపరిచారు. వీడియో చివర్లో.. బాగా ఫేమస్ అయిన ఆఫ్రికా బుడ్డోడు నవ్వుతున్న పార్ట్ కనిపించింది. అయితే ఇన్‌స్టాలో కనిపించిన వీడియోలో ఈ పార్ట్ లేదు.

ఎక్స్‌లో సెర్చ్ చేయగా.. ఇంతియాజ్ మహమూద్ అనే యూజర్ పోస్టు చేసిన వీడియో కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వాడిన క్యాప్షన్‌నే ఈ వీడియోకు సైతం వాడారు. జనవరి 25న పోస్టు చేసిన ఈ వీడియో 3.7 మిలియన్ల యూజర్లను రీచ్ కాగా.. 18 వేలకుపైగా లైకులొచ్చాయి. దీంతో మరికొందరు యూజర్లు పోస్టు చేసిన వీడియోలను సైతం సజగ్ టీమ్ గుర్తించింది.

అయితే ఈ వీడియోల కింద తప్పుడు సమాచారం అని రీడర్స్ జత చేసిన కంటెక్స్ట్ కనిపించింది. ఓ ఫేస్‌బుక్ లింక్‌ను సైతం జతపరిచారు. అది క్లిక్ చేయగా.. ఫేస్ బుక్ పేజీలో ‘భార్య పరిస్థితి ఏంటో అల్లుణ్ని అడగండి’ అని బెంగాలీ భాషలో రాసిన క్యాప్షన్‌తో పోస్టు చేసిన వీడియో కనిపించింది. 2024 జులై 26న పోస్టు చేసిన ఈ వీడియో డ్యురేషన్ 3 నిమిషాల 4 సెక్లన్లు ఉంది. ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన సమాచారం చూడగా.. ఇంట్రోలో ‘హలో ఫ్రెండ్స్, నేను డెల్వార్.. సౌదీ అరేబియాలో నివసిస్తున్నాను. మేం ఎవరినీ కించపర్చేందుకు వీడియోలు చేయము. కేవలం మన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడానికే చేస్తాం.

మేం ఎలాంటి పెళ్లి కార్యక్రమం చేయము. మీకున్న ఫిర్యాదులను మాకు తెలియజేయండి’ అంటూ ఈ-మెయిల్ ఐడీ, వాట్సాప్ నంబర్ ఇచ్చారు.

ఇంట్రోలో పేర్కొనట్టుగానే ఈ ఫేస్‌బుక్ పేజీలో పెళ్లికి సంబంధించి రకరకాల స్క్రిప్టెడ్ వీడియోలను పోస్టు చేశారు. దీన్ని బట్టి వైరల్ అవుతోన్న వీడియో స్క్రిప్టెడ్ అని సజగ్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.

# ట్రంప్ హెచ్చరికలతో వెనక్కి తగ్గిన కొలంబియా..

అమెరికాలో ఉన్న అక్రమ వలస దారులను ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశానికి పంపే విషయంలో.. కొలంబియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అమెరికా నుంచి వచ్చే విమానాలపై నిషేధం కూడా ప్రకటించింది. కానీ ట్రంప్ సుంకాలు పెంచుతామని హెచ్చరించడంతో కొలంబియా వెనక్కి తగ్గింది. అమెరికా పెట్టిన అన్ని నిబంధనలకు ఓకే చెప్పింది. దీంతో అగ్రరాజ్యం సైతం ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేసింది. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ సర్కారే వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్రమ వలదారులపై చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. వారందరినీ తిరిగి వారి దేశాలకు పంపించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ముఖ్యంగా 500 ప్రత్యేక సైనిక విమానాల ద్వారా అక్రమ వలదారులపను వారి స్వేదేశాలకు చేరుస్తున్నారు. అయితే ఈ చర్యలను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వ్యతిరేకించి.. యూఎస్ విమానాలపై నిషేధం విధించారు. దీంతో ట్రంప్ సుంకాలు పెంచుతామంటూ హెచ్చరికలు జారీ చేయగా కొలంబియా వెనక్కి తగ్గింది. దీంతో అమెరికా సైతం.. ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను 500 ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ సర్కారు చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలువురిని పంపించి



వేసింది. ఈ చర్యలపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా తమ దేశానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రత్యేక విమానాల ద్వారా పంపకుండా.. పౌర విమానాల ద్వారా మాత్రమే వారిని తమ దేశానికి పంపించాలం టూ కొలంబియా తెలిపింది. అప్పటి వరకు అమెరికా విమానాలపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.గౌరవంగా పంపించేలా నిబంధనలు రూపొందిస్తేనే విమానాలను అనుమతిస్తా మంటూ ఆ దేశ అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు. ఇప్పటికే కొన్ని సైనిక విమానాలను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలంబియా సర్కారు విమానాలను వెనక్కి పంపడంపై జీర్ణించుకోలేకపోయారు.

# రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్దాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్దాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచనాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్ఎస్‌లో చేరగా దానిని బిఆర్ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు.

అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్దాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.



# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

## ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

బిఆర్ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి

పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

# ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

## ఎగవేత దారుల్లో కనిపించని భయం

## సామాన్య ఖాతాదారులే బలిపశువులు

ముంబయి: పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యాంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని

మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి



బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

# నిష్కామక కర్మ !

తిరుమల: యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం

కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే

కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి.

# సీమ సమస్యలపై నాన్చివేత

## వెనకబాటుకు అందరూ బాధ్యులే




కడప:సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి

పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు.

ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా- అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

# టూత్‌పేస్ట్‌తో పళ్లేకాదు.. ఇవి కూడా మెరిపించేయండి..!



మన పళ్లను తళతళ మెరిపించడమే కాదు.. ఇంకా చాలా పనులే చేస్తుంది. టూత్‌పేస్ట్ ఇంకా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చు.. ఏమి శుభ్రం చేయడానికి ఉపయోగ పడుతుందో ఈ స్టోరీలో చూద్దాం. కొన్నిసార్లు అనుకోకుండా కాఫీ కప్పు చేయి జారి.. నేలపై పడితే ఈజీగానే శుభ్రం చేసుకోవచ్చు. కానీ, అవి గోడ మీద పడితేనే.. ఆ మరకలను తొలగించడం చాలా కష్టం. ఈ మరకలను తొలగించడానికి టూత్‌పేస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. గోడపై టూత్‌పేస్ట్ మరకలను తొలగించడానికి.. టూత్‌పేస్ట్‌ను మరకలపై అప్లై చేసి రుద్దండి. అలా కొన్ని నిమిషాలు వదిలేసి.. ఆ తర్వాత తడి క్లాత్‌తో తుడవండి. ఇలా చేస్తే మరకలు మాయం అవుతాయి. వెండి సామన్లు క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతుంటారు. టూత్‌పేస్ట్‌తో వెండి సామాన్లను తళతళ మెరిపించవచ్చు. టూత్‌పేస్ట్‌ను వెండి సామాన్లకు అప్లై చేసి.. ఆ తర్వాత తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్దండి. ఆ తర్వాత నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా చేస్తే.. వెండి సామాన్లు నలుపు పోయి.. మంచిగా మెరుస్తాయి.

తెల్ల షూస్ త్వరగా మాసిపోతాయ్. వీటిని పూర్వస్థితికి తీసుకురావడం కాస్త కష్టమనే చెప్పాలి. మీ వైట్ షూస్ తిరిగి మెరవాలంటే.. టూత్ పేస్ట్ సహాయపడుతుంది. చెంచా చొప్పున వైట్ టూత్‌పేస్ట్, బేకింగ్ సోడా తీసుకొని, కొద్దిగా నీటిని కలిపి మరకలు ఉన్న చోట రాయండి. నీటితో తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్ది, ఆపై తడి వస్త్రంతో తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి. ఫోన్ ట్రాన్స్‌పరెంట్ కవర్లు.. కొన్ని రోజుల తర్వాత పసుపు రంగులోకి మారతాయి. వాటిని తిరిగి మెరిపించడానికి.. టూత్‌పేస్ట్ సహాయపడతాయి. మీ ఫోన్ కవర్ మీద.. దాని మీద కొన్ని నీళ్లను చిలకరించి, తెల్లని పేస్టుతో రుద్ది కాసేపు అలా వదిలేయండి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే కొత్తదానిలా కనిపిస్తుంది.

# ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..







ఎన్ని ఏళ్ళొచ్చినా యంగ్‌గా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, తెలిసీతెలియక చేసే కొన్ని తప్పుల వల్ల త్వరగా ముసలివారైపోతారట.. అవేంటో తెలుసుకోండి. ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..వయసు పెరుగుతుందంటే ఎవరికైనా అందంగా కనిపించే విషయంలో కాస్తా భయమే ఉంటుంది. అందుకే ఎప్పుడు కూడా చిన్నవారిగానే కనిపించేందుకు యంగ్ లుక్‌ని ఇచ్చే క్రీమ్స్, ప్రోడక్ట్స్ వాడడం, మంచి డైట్, ఎక్సర్‌సైజ్ చేయడం వంటి ఫాలో అవుతారు. తమని తాము చిన్నవారిలా చూసుకునేందుకు ఆరాటపడతారు. కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. అవేంటో తెలుసుకోండి.



ఎక్కువగా పని.. సామర్థ్యానికి మించిన పని చేయడం వల్ల త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపించేలా చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఏ పని అయినా పట్టుదలతో పాటు క్రియేటివిటీగా చేస్తే త్వరగా పనులు పూర్తవ్వడమే కాకుండా శ్రమ తగ్గుతుంది. కాబట్టి, స్మార్ట్‌గా ఆలోచించి అలా పనిచేయడం చాలా ముఖ్యం. అతిగా తినడం.. మనం ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎంత ముఖ్యమో, అందంగా కనిపించడంలోనూ డైట్ అంతే కీ రోల్ పోషిస్తుంది. ఆహారం ఎంత తినాలో తెలిసి ఉండడం చాలా ముఖ్యం.



ఫుడ్ ఎక్కువగా తిన్నా, తక్కువగా తిన్నా అంత మంచిది కాదు. ముఖ్యంగా ఎక్కువగా తిన్నామంటే బరువు పెరిగి త్వరగా ముసలి వారిలా కనిపిస్తారని చెబుతున్నారు నిపుణులు.

నిద్ర.. ఇది కూడా త్వరగా ముసలివారిలా కనిపించేలా చేస్తుంది. ఎక్కువగా నిద్ర పోయినా, అసలే నిద్రలేకపోవ దం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే నిద్రసరిగ్గా ఉండేలా చూసుకోండి.

చివరిగా.. వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వస్తుంది. దానికి కంగారు పడాల్సిన అవసరం లేదు. కానీ, మనసులో ముసలితనం వచ్చినట్టుగా ఫీల్ అయితే వయసులో కూడా ముసలివారిలానే ఫీల్ అవుతారు. కాబట్టి, థింక్ యంగ్.. స్టే యంగ్..

# గ్యాస్, ఎసిడిటీ సమస్యలు రావు..!







ఈ రోజుల్లో పని ఒత్తిడిని తట్టుకోవాలంటే.. ఏడాదికి ఒకసారైనా టూర్లకు వెళ్లాల్సి ఒదే. తెలియని ప్రదేశాలకు వెళ్తే.. మనలో తెలియని ఉత్సాహం నిండుతుంది. ఈ రోజుల్లో చాలామంది గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. ఇలాంటి వారు టూర్స్‌కు వెళ్లినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. జీర్ణ సమస్యల వల్ల.. టూర్ కూడా సరిగ్గా ఎంజాయ్ చేయలేరు. విహారయాత్రకు వెళ్లేవారు.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలు ఉండవని నిపుణులు అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువ గా తినండి..కొంతమంది బ్రేక్‌ఫాస్ట్ హెవీ గా తింటూ ఉంటారు. టూర్లకు వెళ్లినప్పు డు హెవీగా తింటే.. రోజంగా హెవీగా, ఇబ్బందిగా అనిపిస్తుంది. దీంతో, ఏ పనీ సరిగ్గా చేయలేరు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువగా తిన్నా.. త్వరగా నీరసం వచ్చేస్తుంది. మీరు టూర్‌లో ఉన్నప్పుడు మీ బ్రేక్‌ఫాస్ట్‌లో నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటి బలవర్ధకమైన ఆహారం చేర్చుకోండి. ఇలా చేస్తే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు.

ఫ్రెష్ ఫుడ్ తినొచ్చు.. కొంతమంది టూర్లకు వెళ్లినప్పుడు.. లోకల్ ఫుడ్ తినడానికి జంకుతారు. అవి పడకపోతే.. హెల్త్ పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. అయితే తాజాగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు నిపుణులు. ఒకేసారిగా కాకుండా.. మితంగా ఎక్కువసార్లు తింటే మంచిది.

ఇంటి నుంచి తీసుకెళ్లండి.. కొంతమందికి బయట ఫుడ్ పడదు. కాబట్టి, ఇంటి నుంచే కొన్ని రకాల పదార్థాలను తీసుకెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ బయట ఫుడ్ తిన్నా.. ఒకేసారి ఎక్కువగా కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తింటే ఎలాంటి సమస్యా ఉండదు. కొంతమంది అజీర్తి సమస్యలతో టూర్ ఎంజాయ్ చేయలేరు. ఇలాంటి వారు వారి డైట్‌లో పెరుగు తప్పకుండా తీసుకోవాలి. అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం కోసం క్రమం తప్పకుండా నీళ్లు తాగుతుండాలి.

# కాలి గోర్ల చివర్లలో నొప్పి, వాపుగా ఉందా..



చాలా మందికి కాలి బొటనవేళ్ళల్లో నొప్పిగా ఉంటుంది. చివర్లకి వాపు వచ్చి నొప్పిగా అనిపిస్తుంది. దీనికి గోళ్ళ ఫంగస్ కారణం. మరి దీనికి ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. నెయిల్ ఫంగస్. గోర్లలో ఫంగస్ కారణంగా చాలా సార్లు సమస్య వస్తుంది. దీంతో వేళ్ళలో నొప్పి ప్రారంభమవుతుంది. అది అలానే కొనసాగితే గోర్ల ఆకృతి, రంగు కూడా మారుతుంది. దీనికి చక్కని ఇంటి చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. కారణాలు.. గోర్ల నొప్పి, పుండ్లు కావడానికి కొన్నిసార్లు సరిగా క్లీన్ చేయకపోవడం, ఇన్ గ్రోన్ టో నెయిల్స్ కారణంగా సమస్య వస్తుంది. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. దీని వల్ల నొప్పి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని ఇంట్లోనే తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.





యాపిల్ సైడర్ వెనిగర్.. ఇందులో ఎక్కువగా యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాస్తా నీటిలో యాపిల్ సైడర్ వెనిగర్ వేసి అందులో పాదాలని ఉంచండి. ఎసిటిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఏండే ఈ వెనిగర్ మీ యాసిడ్ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని తగ్గించడంలో హెల్ప్ అవుతుంది. దీని వాసనని తట్టుకోలేని వారు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలపొచ్చు.

బ్లాక్ టీ.. గోళ్ళ ఫంగస్ సమస్యని దూరం చేసేందుకు బ్లాక్ టీ కూడా టానిక్‌లా పని చేస్తుంది. ఇది గోళ్ళ ఫంగస్, ఇన్ఫెక్షన్ పెరుగుదలని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. దీని కోసం మీరు డీకాషన్ తయారు చేసి అది గోరువెచ్చగా అయ్యాక కాళ్ళని అందులో నానబెట్టండి.

వెల్లుల్లి.. వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది.





ఇందులో అలిసిన్ అనే యాంటీ ఫంగల్ ఏజెంట్ ఉంది. దీనిని నేరుగా దంచి పెట్టడం లేదా రసం రాయండి. అరగంట అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా ఫంగస్‌కి కారణమయ్యే తేమని గ్రహించగలదు. బేకింగ్ సోడాను కొద్దిగా నీటితో కలిపి పేస్టులా చేయండి. దీనిని ఇన్‌గ్రోన్ గోర్ల చుట్టూ రాయండి. 15 నుండి 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితతో క్లీన్ చేయండి.

నిమ్మరసం.. అనేక రకాల ఆరోగ్య సమస్యలకి పరిష్కారమని చెప్పొచ్చు. ఇన్ఫెక్షన్లని దూరం చేయడానికి నిమ్మరసం బాగా పనిచేస్తుంది. నిమ్మరసాన్ని రాయడం వల్ల సమస్య చాలా వరకూ తగ్గుతుంది.

# యాంటీ ఆక్సిడెంట్ రిచ్ డైట్..



రోజంతా అలసటగా అనిపిస్తుందా..? ఎలాంటి కారణంగా లేకుండాకండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారా..? మీ చర్మం నిర్జీవంగా మారిందా..? నీరసంగా, నిస్సత్తువగా ఉంటుందా..? మీ సమాధానం అవునూ అయితే.. మీ ఆహారంలో యాంటీఆక్సిడెంట్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు.. మీ శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్, ఆక్సిడెంట్లను బయటకు పంపడంలో యాంటీఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుంటే.. ఇమ్యూనిటీ వీక్ అవుతుంది, ఆరోగ్యం క్షీణిస్తుంది. అందుకే, మన డైట్‌లో యాంటీఆక్సిడెంట్ రిచ్ ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. యాంటీఆక్సిడెంట్ వల్ల టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.. హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు తమ స్వంత ఎలక్ట్రాన్‌లను దానం చేసి.. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేస్తుంది. ఈ ప్రక్రియ మీ శరీర కణాలలోని.. ఇతర అణువులకు హాని కలిగించే.. ఆక్సిడెంట్ల గొలుసు ప్రతిచర్యను విచ్ఛిన్నం చేస్తుంది.




శక్తిని మెరుగుపరుస్తుంది.. ఇది శరీరాన్ని డిటాక్స్ చేసి.. శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది మీ శరీరానికి శక్తిని అందిస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ న్యూట్రిషన్‌లో ప్రచురించిన పరిశోధన ప్రకారం, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల "ఏరోబిక్ గ్లూకోజ్ మెటబాలిజం" ద్వారా శక్తి ఉత్పత్తిని పెంచవచ్చు.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను నాశం చేసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. ఇది ధమనుల ద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని, గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుందని.. అధ్యయనాలు చెబుతున్నాయి.



చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.. యాంటీఆక్సిడెంట్లు.. చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షిస్తాయి. మీ కణాలలో రక్త ప్రసరణను పెంచుతాయి, చర్మ తేమను నిర్వహిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. వృద్ధాప్య ఛాయలు తర్వగా రాకుండా అడ్డుకుంటాయి.

కంటి చూపును రక్షిస్తాయి.. పీర్ - రివ్యూడ్ జర్నల్ ప్రకారం ఆకుపచ్చ కూరగాయలలో ఉండే.. లుటిన్, జియాక్సింతిన్ వంటి పోషకాలు యాంటీఆక్సిడెంట్‌లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. విటమిన్ సి, ఇ కూడా యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సమస్యలను నివారిస్తాయి.



ఈ ఫుడ్స్‌లో ఉంటాయి.. యాంటీ ఆక్సిడెంట్లు ఆహారం ద్వారానే వస్తాయి. ఆకు కూరలు, కాయగూరలు, పండ్లలోనే ఇవి లభిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. ఎక్కువగా క్యారెట్, క్యాబేజీ, టమాట, ఉల్లి, దుంపలు, బీన్స్, చిక్కుళ్లు, యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయి, గ్రీన్ టీ, ఆలివ్ ఆయిల్, తెనే లాంటి వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా కనిపిస్తాయ్.


# బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పక్కా..

బొప్పాయి పండు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. దీనిని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి. రోజూ బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పొందడం పక్కా.. పిల్లల నుంచి పెద్దల వరకూ ఇష్టపడే పండ్లలో బొప్పాయి పండు ఒకటి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ బొప్పాయి రసాన్ని 30 నుండి 50మిల్లీ లీటర్ల వరకూ రోజూ తీసుకుంటే కొన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు నిపుణులు.



హెల్త్ బెనిఫిట్స్.. బొప్పాయి పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతుంది. దీంతో పాటు జీవక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది ముఖ్యంగా పిల్లల్లో కడుపులోని పురుగులని చంపుతుంది. దీంతో పాటు చాలా లాభాలు ఉన్నాయి.

పీరియడ్ పెయిన్స్.. బొప్పాయిలో గర్భాశయంలోని వ్యర్థాలు, ట్యాక్సిన్స్‌ని బయటకు పంపే శక్తి ఉంది. ఇది రుతుస్రావం సమయంలో వ్యర్థాలను బయటకు పంపుతుంది. కడుపు నొప్పిని తగ్గిస్తుంది. గర్భం దాల్చాలనుకునే మహిళలు దీనికి దూరంగా ఉంటే చాలా మంచిది. దీనిని రోజుకి 30 మిల్లీగ్రాముల వరకూ తీసుకోవచ్చు. ఇందులో హార్మోన్ల అసమతుల్యతని కూడా హెల్ప్ చేస్తుంది.



బొప్పాయిలో విటమిన్ ఎతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. కాబట్టి, జ్యూస్‌ని తక్కువగా మోతాదులో ఉంటాయి. ముఖ్యంగా పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్, మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



శరీర బరువు తగ్గడం.. పండ్లు బరువు తగ్గించేందుకు బొప్పాయి పండు హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఫైబర్ ఎక్కువగా ఉండడం చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం దూరమవుతుంది. ఇందులో విటమిన్ ఎ సహా పోషకాలు ఉంటాయి. దీంతో జీర్ణక్రియ పెరిగి చెడు కొలెస్ట్రాల్ కొవ్వుని తగ్గిస్తుంది. రోజూ ఉద యాన్నే బొప్పాయి తీసుకుంటే బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. చర్మ కాంతి చర్మాన్ని అందంగా మార్చడంలోనూ ఈ పండ్లు చాలా కీ రోల్ పోషిస్తాయి. ఇందులో విటమిన్ ఎ, పొటాషియలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఇది చర్మంలో మృతకణా లను దూరం చేసి ముఖానికి రక్త ప్రసరణ పెంచి డార్క్ కాంప్లెక్షన్ ని తగ్గించి మంచి రంగు వస్తుంది.



ఇమ్యూనిటీ.. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇమ్యూనిటీని పెంచుతాయి. దీంతో చాలా వరకూ సీజనల్ సమస్యలు, జ్వరం, జలుబు వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.

# ఆదాయ పన్ను తగ్గాలి..

బడ్జెట్‌లో మెజారిటీ ట్యాక్స్‌పేయర్స్ కోరేదిదే రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) రేట్లు తగ్గాలనే అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్టు బుధవారం గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వే తెలిపింది.

రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) రేట్లు తగ్గాలనే అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్టు బుధవారం గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వే తెలిపింది. 57 శాతం మందిది ఇదే మాట అని స్పష్టం చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలో తాజా సర్వే ఫలితాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

ప్రోత్సాహకాలు పెరగాలి

ప్రస్తుతం వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల్లో 72 శాతం మంది కొత్త ఆదాయ పన్ను విధానాన్నే ఎంచుకుంటున్నారు. అయినప్పటికీ 63 శాతం మంది పాత ఆదాయ పన్ను విధానం కిందనున్న ప్రోత్సాహకాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడుతున్నట్టు సర్వే పేర్కొన్నది. ఇక కొత్త పన్ను విధానంలోనూ పన్ను రేట్లు తగ్గాలని దాదాపు 46 శాతం మంది డిమాండ్ చేస్తుండగా, ఈసారి పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచుతారన్న విశ్వాసాన్ని 26 శాతం మంది వ్యక్తం చేశారు. ఈ సర్వేలో 500 మందికిపైగా పాల్గొనగా, వ్యక్తిగత ఆదాయ పన్ను తగ్గి, వ్యక్తుల ఆదా యం పెరిగేలా రాబో యే బడ్జెట్ నిర్ణయాలుండాలని అంతా కోరుకుంటున్నట్టు గ్రాంట్ థోంటన్ వెల్లడించింది.

10 సర్వేలో డిమాండ్లు

కొత్త ఆదాయ పన్ను విధానం కింద హౌజ్ ప్రాపర్టీ నష్టాలను తమ వ్యక్తిగత ఆదాయాలకు తగ్గట్టు సర్దుబాటు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని 53 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు.

పాత ఆదాయ పన్ను విధానంలో సర్దుబాట్ల పరిమితిని పెంచాలని లేదా రూ.2 లక్షల పరిమితిని తొలగించాలని సుమారు 47 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ డిమాండ్ చేస్తున్నారు.

నష్టాల సర్దుబాటుతో నిర్మాణ రంగంలో పెట్టుబడులకు దన్ను లభిస్తుందని మెజారిటీ వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు అభిప్రాయపడుతున్నారు.

# మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే



దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఎస్25, ఎస్ 25o ఫోన్ల ధర, ఇతర వివరాలు..

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25o ఫోన్లు 12జీబీ ర్యామ్o256జీబీ స్టోరేజ్, 12జీబీo512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120 రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25oలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి.

50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25oలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25o బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

ఎస్ 25 అల్ట్రా ఫోన్ల ధర, ఇతర వివరాలు..

ఎస్ 25 అల్ట్రా మూడు వేరియంట్లలో లభించనుంది. 12జీబీ ర్యామ్ o 256జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్ o 51జీబీ స్టోరేజ్, 12 జీబీ ర్యామ్ o 1టీబీ స్టోరేజ్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ ఫోన్ల ధరలు రూ.1,29,999 నుంచి ప్రారంభమవుతాయి. టైటానియం బ్లాక్, గ్రే, సిల్వర్‌బ్లూ, వైట్ బ్లూ రంగుల్లో లభిస్తాయి. 6.9 ఇంచెస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటు ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, ఆండ్రాయిడ్ 15 ఓఎస్ ఆధారిత వన్ యూఐ 7తో ఇది పని చేస్తుంది. దీనికి కూడా 7 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇవ్వనున్నారు. ఇందులో 45 వాట్స్‌కి సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇందులో అధునాతనమైన కెమెరా ఫీచర్లు ఉన్నాయి. మొత్తం వెనక వైపు 4 కెమెరాలు ఇచ్చారు. 200 ఎమ్‌పీ ప్రైమరీ కెమెరా, 50 ఎమ్‌పీ అల్ట్రా వైడ్ కెమెరా, 50 ఎమ్‌పీ టెలీ ఫొటో కెమెరా, 10 ఎమ్‌పీ టెలిఫొటో కెమెరా అమర్చారు. సెల్ఫీ కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది.

# వారానికి 90 గంటల పని విధానంపై ఆసక్తికర వ్యాఖ్యలు



రోజులో ఎనిమిది, తొమ్మిది గంటలకు మించి ఎక్కువ పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించలేరని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. ఇటీవల లారెన్స్ అండ్ టూబ్రో చైర్మన్ చేసిన వారంలో 90 గంటల పనిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

రోజులో ఎనిమిది, తొమ్మిది గంటలకు మించి ఎక్కువ పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించలేరని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. ఇటీవల లారెన్స్ అండ్ టూబ్రో చైర్మన్ చేసిన వారంలో 90 గంటల పనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారాల్లో కూడా తన ఉద్యోగులను పని చేయించలేకపోతున్నందుకు తాను చింతిస్తున్నానని సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు. తాజాగా ఓ వైబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదార్ పూనావాలా మాట్లాడుతూ.. మనిషి ఎంత వరకు భరించగలుగుతాడన్నారు. ఎనిమిది, తొమ్మిది గంటలకు మంచి పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించేరన్నారు. కొన్ని సార్లు ఎక్కువగా పని చేయాల్సి వస్తుందన్నారు. కానీ, ప్రతిరోజూ అలా చేయడం సాధ్యం కాదన్నారు.

సోమవారం నుంచి ఆదివారం వరకు ఆఫీసుల్లోనూ పని చేయలేరని చెప్పారు. ఇది కొంచెం ఆచరణాత్మకం కాదన్నారు. తాను కరోనా సమయంలో రాత్రి 11 గంటల వరకు ఇంటికి వెళ్లేవాడనని తెలిపారు. పనిలో ఎంత సమయం వెచ్చించాలన్న విషయం మనం ఉన్న పరిస్థితులను బట్టి ఉంటుందన్నారు. ఎవరైనా కొత్త వ్యాపారాన్ని మొదలు పెడితే.. లక్ష్యాన్ని సాధించేందుకు ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కష్టపడి పని చేసేందుకు వేరే ప్రత్యామ్నాయం లేదన్న ఆయన.. ఎంత వ్యూహాత్మకంగా, నాణ్యంగా చేస్తున్నామనేదే కీలకమైన విషయమన్నారు. ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 90 గంటల పని విధానాన్ని సమర్థించారు. ఆయన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. అంతకు ముందు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సైతం 70 గంటలు పని చేయాలన్న విషయం తెలిసిందే.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది.

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 76,743.54 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. ట్రేడింగ్‌లో దాదాపు 2,017 షేర్లు లాభాలపడ్డాయి. మరో 1,780 షేర్లు పతనమయ్యాయి.

నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి. బీపీసీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్ గ్రిడ్ కార్ప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు రెండుశాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మీడియా, ఫార్మా రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. మరోవైపు ఆయిల్, గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టపోయాయి.

# బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..!




ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎన్ఎస్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది. యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ ఎల్ పేర్కొంటుంది. ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది. ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ టూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.

# కేంద్ర బడ్జెట్‌పైనే రియల్ ఎస్టేట్ ఆశలు..!




పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై పలు రంగాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. ఇందులో ఒకటి రియల్ ఎస్టేట్ రంగం.

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై పలు రంగాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. ఇందులో ఒకటి రియల్ ఎస్టేట్ రంగం. వాస్తవంగా బడ్జెట్ అంటే.. అన్ని వర్గాలు తమకు ఏదైనా శుభవార్త చెబుతారేమోనని ఆశపడుతుంటాయి.


ఈ సారి ప్రభుత్వం, బడ్జెట్ వైపు రియల్ ఎస్టేట్ రంగం సైతం భారీగానే ఆశలు పెట్టుకున్నది. గత ఏడాది రియల్ ఎస్టేట్ రంగం తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నది.

ఈ క్రమంలో బడ్జెట్‌లో ఏమైనా ఊరట కలుగుతుందేమోనని రియల్ ఎస్టేట్ వర్గాలు ఆశిస్తున్నాయి. ప్రస్తుతం గృహ రుణాల వడ్డీ రేట్లు పెరగడంతో పాటు ఇండ్లు కొనుగోలు చేస్తే వర్తించే పన్ను మినహాయింపులు పరిమితంగానే ఉన్నాయి. భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో వేతన జీవుల ఆదాయం ఎక్కువగా ఇంటి అవసరాలకే సరిపోతుంది. దాంతో సొంతింటి కల చివరకు.. కలగానే మిగిలిపోతున్నది. రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ ఉంటేనే.. మిగతా రంగాల వ్యాపారాల్లోనూ పెరుగుదల ఉంటుందని.. లేదంటే తగ్గిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో తమకు ప్రయోజనాలు కల్పిస్తుందని గృహనిర్మాణదారులతో పాటు కొనుగోలుదారులు ఆశిస్తున్నారు. సిమెంట్, స్టీల్, ఐరన్‌తో పాటు నిర్మాణానికి అవసరమయ్యే సామగ్రికి సంబంధించిన జీఎస్టీని తగ్గించడంతో పాటు గ్రీన్ బిల్డింగ్స్‌కు ప్రోత్సాహకాలు అందించాలని కోరుకుంటున్నారు. ఇక గృహ కొనుగోలుదారులు మాత్రం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24 కింద వడ్డీరేట్లపై ఇన్‌కం ట్యాక్స్ పన్నులో మినహాయింపు పరిధిని రూ.5లక్షలకు పెంచాలని ఆశిస్తున్నారు. ప్రస్తుతం గృహ రుణ వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రూ.2 లక్షలుగా ఉన్నది.

నిర్మాణ సామగ్రిపై జీఎస్టీ తగ్గింపుతో పాటు వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.5లక్షలకు పరిమితి పెంచితే రియల్ ఎస్టేట్ రంగం భారీగా వృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గృహ రుణ వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను రూ.2లక్షలు బాగా తక్కువ అని పేర్కొంటున్నారు. పన్ను మినహాయింపును పరిమితి రూ.5లక్షలకు పెంచితే ఇండ్లను కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తారని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. దాంతో రియల్ ఎస్టేట్ పుంజుకోవడంతో పాటు ఆదాయపు పన్ను రూపంలోనూ ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. మరి ఈ సారి బడ్జెట్‌లో ఏమైనా నిర్మాణ రంగానికి కేంద్రం ఊరట కల్పిస్తుందా? లేదా? వేచి చూడాల్సిందే.

# వరుస పతనాలకు బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్ పడింది. బ్యాంకింగ్, వడ్డీరేటుకు సంబంధించిన రంగాల షేర్లకు లభించిన మద్దతుతో సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఆర్థిక వ్యవస్థలోకి భారీగా నిధులను చొప్పించడానికి రిజర్వుబ్యాంక్ సిద్ధమవుతున్నట్లు వచ్చిన వార్తలు మదుపరులను కొనుగోళ్లవైపు నడిపించాయి.

వరుస పతనాలకు బ్రేక్

సెన్సెక్స్ 535, నిఫ్టీ 128 పాయింట్ల లాభం

ముంబై, జనవరి 28 : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్ పడింది. బ్యాంకింగ్, వడ్డీరేటుకు సంబంధించిన రంగాల షేర్లకు లభించిన మద్దతుతో సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఆర్థిక వ్యవస్థలోకి భారీగా నిధులను చొప్పించడానికి రిజర్వుబ్యాంక్ సిద్ధమవుతున్నట్లు వచ్చిన వార్తలు మదుపరులను కొనుగోళ్లవైపు నడిపించాయి. దీంతో ఇంట్రాడే వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివర్లో ఈ భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 535.24 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 75,901.41 వద్ద ముగియగా, 128.10 పాయింట్లు అందుకొని నిఫ్టీ 22,957.25 వద్ద స్థిరపడింది.

గడిచిన రెండు రోజులుగా భారీగా పతనమైన సూచీలకు రిలీఫ్ ర్యాలీ దొరికిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటర్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతి, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్‌ఫార్మా, లార్సెన్ అండ్ టుబ్రో, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, నెస్లె, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్ సూచీ అత్యధికంగా 1.49 శాతం లాభపడగా, ఆర్థిక సేవలు 1.45 శాతం, రియల్టీ 1.27 శాతం, ఆటో 1.16 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు, హెల్త్‌కేర్, ఇండస్ట్రీయల్స్, యుటిలిటీ, క్యాపిటల్ గూడ్స్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ, ఐటీ రంగ షేర్లు పతనం చెందాయి.

# పన్ను ఊరట దక్కేనా?



వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం (ఫిబ్రవరి 1) బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీంతో ఆదాయ పన్ను (ఐటీ) విధానానికి సంబంధించి ట్యాక్స్‌పేయర్స్, సగటు వేతన జీవులు భారీ ఆశల్నే పెట్టుకున్నారు.

**అటు పాతది.. ఇటు కొత్తది**

రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను విధానాల్లో ట్యాక్స్‌పేయర్స్ కోరుకుంటున్న మార్పులివే

న్యూఢిల్లీ, జనవరి 28: వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం (ఫిబ్రవరి 1) బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీంతో ఆదాయ పన్ను (ఐటీ) విధానానికి సంబంధించి ట్యాక్స్‌పేయర్స్, సగటు వేతన జీవులు భారీ ఆశల్నే పెట్టుకున్నారు. పాత, కొత్త ఆదాయ పన్ను విధానాలను అనుసరించేవారు మాకివి కావాలన్న డిమాండ్లను వ్యక్తం చేస్తున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ క్షీణత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, తగ్గుతున్న వృద్ధిరేటు అవకాశాలు, అధిక వడ్డీరేట్లు, నిరాశపరుస్తున్న ఉత్పత్తి, మందగించిన వినిమయ సామర్థ్యం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల ప్రభావం వంటివి ఇప్పుడు మోదీ సర్కారుకు సవాల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ ఎవరి అంచనాల్ని, మరెవరి ఆశల్ని ఎంతవరకు నెరవేరుస్తుందన్నది మిక్కిలి ప్రాధాన్యతగా నిలుస్తున్నది.

పన్ను కోతలు, మినహాయింపులు లేకుండా సరళతరంగా రూపొందించినదే కొత్త పన్ను విధానం. 2020 బడ్జెట్‌లో దీన్ని మోదీ సర్కారు పరిచయం చేసింది. వార్షిక ఆదాయ పరిమితులు, దానికి తగ్గట్టు పన్ను శ్లాబులే ఇందులో ఉంటాయి. ఇక పాత పన్ను విధానంలో రకరకాల సెక్షన్ల కింద వివిధ పెట్టుబడులు, పొదుపు, ఆదాయ-వ్యయాలపై పన్ను కోతలు, మినహాయింపులు వర్తిస్తాయి. ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల ప్రకారం ప్రస్తుతం దేశంలోని 72 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్.. కొత్త ఆదాయ పన్ను విధానాన్నే అనుసరిస్తున్నారు. 28 శాతం మంది పాత ఆదాయ పన్నును ఎంచుకొంటున్నారు. వీరిని కూడా కొత్త ఆదాయ పన్ను విధానంలోకే తేవాలని గత కొన్నేండ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదు. కొత్త పన్ను విధానానికే మెరుగులు దిద్దుతూ వస్తున్నది. మరి ఈసారైనా ఈ రెండు విధానాల్లో మార్పులు కావాలని కోరుతున్న ట్యాక్స్‌పేయర్స్ ఆశలు ఫలిస్తాయా? లేక ఎప్పట్లాగే కొత్త పన్ను విధానానికి సంబంధించి వచ్చే డిమాండ్లపైనే దృష్టి సారిస్తారా? అన్నది వేచిచూడాల్సిందే.

**బడ్జెట్‌లో ట్యాక్స్ పేయర్స్ డిమాండ్లు..**

**పాత పన్ను విధానంలో..**

పన్ను మినహాయింపు: కనీస పన్ను మినహాయింపు పరిమితిని రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలి.

స్టాండర్డ్ డిడక్షన్: కొత్త పన్ను విధానంలో ఉన్నట్టుగానే స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000కు పెంచాలి.

గృహ రుణం: సెక్షన్ 24 కింద గృహ రుణం ఈఎంఐలో వడ్డీకి సంబంధించి ప్రస్తుతం ఏటా రూ.2 లక్షలుగా ఉన్న పన్ను మినహాయింపు పరిమితిని రూ.3 లక్షలకు పెంచాలి.

సెక్షన్ 80సీ, డీ: సెక్షన్ 80సీ కింద వర్తిస్తున్న గరిష్ఠ పన్ను మినహాయింపు పరిమితిని ఏటా రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలి. 80డీ కిందనున్న పన్ను ప్రయోజనాలను రూ.25వేల నుంచి రూ.40వేలకు పెంచాలి. సీనియర్ సిటిజన్లకైతే ఇప్పుడున్న రూ.50వేలు కాకుండా రూ.75వేలుగా నిర్ణయించాలి.

**కొత్త పన్ను విధానంలో..**

పన్ను రేట్లు: వార్షిక ఆదాయం రూ.12-15 లక్షల మధ్య ఉంటే పన్ను రేటును 20 శాతం నుంచి 15 శాతానికి తగ్గించాలి. రూ.15-20 లక్షల మధ్య ఉన్నైట్టెతే ఇప్పుడున్న 30 శాతం నుంచి 20 శాతానికి తీసుకురావాలి. రూ.20 లక్షలపైన వార్షిక ఆదాయం ఉన్నవారికి 30 శాతం విధించాలి. దీనివల్ల మధ్యతరగతి, ముఖ్యంగా వేతన జీవులకు ఊరట లభిస్తుంది. అలాగే ఆర్థికాభివృద్ధికి కీలకమైన వినిమయ శక్తి పుంజుకుంటుందని చెప్తున్నారు.

**సెక్షన్ 80సీ, డీ: సెక్షన్ 80సీ కింద వర్తిస్తున్న గరిష్ఠ పన్ను మినహాయింపు పరిమితిని ఏటా రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలి. 80డీ కిందనున్న పన్ను ప్రయోజనాలను రూ.25వేల నుంచి రూ.40వేలకు పెంచాలి. సీనియర్ సిటిజన్లకైతే ఇప్పుడున్న రూ.50వేలు కాకుండా రూ.75వేలుగా నిర్ణయించాలి.**

**స్టాండర్డ్ డిడక్షన్: రూ.75వేల నుంచి లక్ష రూపాయలకు పెంచాలి.**

ఎన్‌పీఎస్: నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్)కు వెళ్లే ఉద్యోగుల విరాళాలకు సెక్షన్ 80సీసీడీ(1బీ) కిందనున్న రూ.50వేల పన్ను మినహాయింపును వర్తింపజేయాలని కొత్త పన్ను విధానంలోని ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు. అప్పుడే రిటైర్మెంట్ నిధిని పెంపొందించుకోవడం, ఆర్థిక భద్రత మెరుగుపడటం, ప్రావిడెంట్ ఫండ్‌కే కాకుండా ఎన్‌పీఎస్‌కూ ఆదరణ పెరగడం జరుగుతుందని మెజారిటీ పన్ను చెల్లింపుదారులు భావిస్తున్నారు. ప్రస్తుతం పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీసీడీ (1) కింద ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను మినహాయింపు ఉన్నది. అయితే సెక్షన్ 80సీసీడీ (1బీ) కింద ఎన్‌పీఎస్‌కు చెల్లించే మొత్తాలకు సంబంధించి అదనంగా మరో రూ.50,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు. దీంతో ఈసారి బడ్జెట్‌లో ఈ సదుపాయం కొత్త పన్ను విధానం ఎంచుకొన్న ట్యాక్స్‌పేయర్స్‌కూ కల్పించాలన్న డిమాండ్లు వస్తున్నాయి.





# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు

మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు.

సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న “మా ఇంటి బంగారం” సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ “రక్త బ్రహ్మాండ్” లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు



తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భార్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు.



# ఓజీ షోలో విషాదం

**స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# ఏ సర్టిఫికెట్ సినిమాకు పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి పలువురు నెటిజన్ల విమర్శలు



పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ‘ఏ’ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,